నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్ధిపేట

ఆదివారం 26 నవంబర్ 2023

### ఆశీర్వదిస్తే మరింత
## అభివృద్ధి..!

- జిన్నారం మండలంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి రోడ్ షో
- తరలివచ్చిన స్థానిక ప్రజలు ఆత్మీయ స్వాగతాలు
- ప్రతిపక్షాలను నమ్మితే మోసపోతం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



వివరాలు 3లో

## కేసీఆర్ హయాంలో
## రాష్ట్రమంతా సస్యశ్యామలం

- ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి
- కేసీఆర్ కి మద్దతుగా విస్తృత ప్రచారం





వివరాలు 6లో

### పటిష్టమైన...
## 'బందోబస్తు'

: సిపి శ్వేత



సిద్దిపేట ప్రతినిది, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని దుబ్బాక పట్టణంలో నేడు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రజా ఆశీర్వాద బహిరంగ సభ ఉన్నందున శనివారం రోజున దుబ్బాక పట్టణంలో ఉన్న రెడ్డి ఫంక్షన్ హాల్ లో పోలీస్ అధికారులకు పటిష్టమైన బందోబస్తు గురించి సిపి శ్వేత దిశా నిర్దేశం చేశారు. సబ్ రిజిస్టర్ ఆఫీస్ పక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలో ఉన్న సభాస్థలిని పార్కింగ్ ప్రదేశాలను తదితర ప్రాంతాలను పోలీస్ అధికారులతో కలిసి సందర్శించి, తగు సూచనలు సలహాలు చేశారు.

వివరాలు 2లో

# కేసిఆర్‌ను ఓడిస్తేనే...
# మన భూములకు రక్షణ

- కేసీఆర్ కి మళ్ళీ ఓటు వేస్తే ఊర్లకు ఊర్లని మాయం చేస్తడు
- కేసీఆర్ కి ఉన్నదల్లా అసైన్డ్ భూములను లాక్కొని పేదలను రోడ్డు పాలు చేయడమే
- బానిసత్వంలో మగ్గుదామా.. బయట పడదామా..?
- ఒక్కసారి ఆలోచన చేయండి
- నన్ను నిండు మనసుతో ఆశీర్వదించండి
- కాలికి ముల్లు గుచ్చుకుంటే పంటితో తీసేలా సేవ చేస్తా
- గజ్వేల్ బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్
- ములుగు మండలంలో విస్తృత ప్రచారం
- ఈటెలకు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు





గజ్వేల్, మేజర్ న్యూస్; గజ్వేల్ లో కెసిఆర్ ను ఓడిస్తేనే మన భూములకు రక్షణ ఉంటుందన్నారు గజ్వేల్ బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్. శనివారం గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం ములుగు మండలంలోని బండమైలారం, కొత్తూరు, తునికి బొల్లారం, ఆర్ అండ్ ఆర్ కాలనీ, కొక్కొండ, సింగన్న గూడెం, వంటిమామిడి, శిలాసాగర్, వాగునూతి తదితర గ్రామాల్లో ఈటల రాజేందర్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు బ్రహ్మరథం పట్టి ఘనస్వాగతం పలికి భారీర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటెల మాట్లాడుతూ కెసిఆర్ భూములు గుంజుకొని తల్లిని పిల్లని వేరు చేసినట్టు బాధపెడుతున్నారన్నారు. బీజేపీ వచ్చాక ఒక్క ఎకరం కూడా తీసుకోమన్నారు. డబల్ బెడ్ రూమ్, రుణమాఫీ, 57 ఏళ్లకే పెన్షన్, మహిళలకు వడ్డీలేని రుణాలు, నిరుద్యోగ భృతి, దళితులకు మూడు ఎకరాలు ఏవీ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇవ్వలేదన్నారు.

వివరాలు 2లో

## అవినీతి నాయకులకు...
## ఓటుతో సమాధానం చెప్పాలి..!

- కబ్జాకోర్ ఎమ్మెల్యేను ఇంటికి పంపాలి..!
- కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పిలుపు.





వివరాలు 2లో

# కేసీఆర్‌ను ఓడిస్తేనే... మన భూములకు రక్షణ





మొదటిపేజీ తరువాయి...

భూములు గుంజుకోవటానికి కేసీఆర్ ఇచ్చిన నోటీసులన్నీ రద్దు చేస్తామన్నారు. ఒక్క ఎకరం కూడా పోనివ్వమన్నారు. హైదరాబాద్ దగ్గర ఉండటం గజ్వేల్ కి శాపం అయిందన్నారు. కేసిఆర్ కి ఓటేసిన పాపానికి భూములన్నీ గుంజుకుంటున్నారన్నారు. నేను వస్తున్న తెలవగానే కెసిఆర్ కామారెడ్డికి పారిపోయాడన్నారు. కెసిఆర్ కి మీ మీద నమ్మకం లేదన్నారు. ఈటల రాజేందర్ పేదవాళ్ల వైపు, ధర్మం వైపు ఉంటాడని, అన్యాయానికి వ్యతిరేకంగా కొట్లాడుతాడన్నారు. మీరు అధికారం ఇస్తే కెసిఆర్ నే కాదు కేసీఆర్ జేజమ్మతో కూడా కొట్లాడతానన్నాడు. నరేంద్ర మోదీ మొన్న హైదరాబాద్ వచ్చినప్పుడు కొన్ని హామీలు ఇవ్వమని చెప్పారన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తామని చెప్పమన్నారన్నారు. వరికి 3100 రూ. మద్దతు ధర ఇస్తామన్నారు. దీంతో ఒక్క ఎకరానికి 25 వేల రూపాయలు అదనంగా లాభం చేకూరుతుందన్నారు. డ్రిప్పు, స్పింక్లర్లు, ట్రాక్టర్ల సబ్సిడీ, గ్రీన్ హౌస్, పాలేహౌజ్, పందిరి వ్యవసాయం, వ్యవసాయ పనిముట్లు అన్నిటినీ సబ్సిడీ ధరల్లో అందించేవారు కానీ కెసిఆర్ ఒక్క రైతుబంధు ఇచ్చి ఇవన్నీ తీసివేశారన్నారు. బిజెపి వస్తే ఇవన్నీ పునరుద్ధరిస్తామన్నారు. బిజెపి వస్తే పెన్షన్లు పోవని ఒకే ఇంట్లో ముసలి వారికి ఇద్దరికీ పెన్షన్లు అందిస్తామన్నారు. పార్టీలు మారినా, ప్రభుత్వాలు మారినా, వ్యక్తులు మారినా ఉన్న స్కీములు పోవని స్పష్టం చేశారు. గరీబ్ మహిళలకు 4 సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. 10 లక్షల రూపాయలలోపు వైద్యం ఉచితంగా అందిస్తామన్నారు. మీ పిల్లల ఫీజుల భారం మీ మీద పడకుండా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్య ఉచితంగా అందిస్తామన్నారు. ఆడపిల్ల పుడితే రెండు లక్షల రూపాయలు డిపాజిట్ చేస్తామన్నారు. బీజేపీ మాట ఇస్తే తప్పేది కాదన్నారు. మాట ఇచ్చి తప్పే వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. మల్లన్న సాగర్లో 9 గ్రామాలు మునిగిపోతే వారిని తీసుకువచ్చి గజ్వేల్ లో పెట్టాడన్నారు. అందులో ఉన్నవారికి ఏ పని లేదన్నారు. మల్లన్నసాగర్ భూనిర్వసితులు అడ్డా మీద కూలీలుగా మారారన్నారు. భూములు తీసుకొని కార్పొరేట్ కంపేనీలకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. కెసిఆర్ కి ఓటు వేసినందుకు మన భూములు గుంజుకుంటున్నారని మండిపడ్డారు. మళ్ళీ ఓటు వేస్తే ఊర్లకు ఊర్లని మాయం చేస్తాడన్నారు. కేసీఆర్ కి గుణపాఠం చెబుదాంమని నన్ను నిండు మనసుతో దీవించాలని బీజేపీకి ఓటేసి ఆశీర్వదించాలని కోరారు. మీ కాలికి ముల్లు గుచ్చితే పంటితో తీసేలా సేవ చేస్తానన్నారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి రైతులు అంటే చులకన ఎందుకు

- పెద్ద నియోజకవర్గన్ని చిన్న పిల్లాడి చేతిలో పెడితార
- బీఆర్ ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి



మెదక్ మేజర్ న్యూస్ : తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీకి రైతులు అంటే చులకన, ఎందుకని మెదక్ బి అర్ ఎస్ అభ్యర్థి పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. శనివారం మెదక్ జిల్లా మెదక్ మండల పరిధిలోని పేరూర్ ,ర్యాలమడుగు,మాచవరం ,మాంబోజీపల్లిలో బి అర్ ఎస్ అభ్యర్థి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ పరిపాలన లో రైతుల పంట పొలాల సింగుర్ నీళ్ల కోసం రాస్తారోకో లు చేశామని గుర్తు చేశారు. అలాగే మందు బస్తాల కొరత ఉండేదని ఫర్టిలైజర్ షాప్ లో ముందు చెప్పులను క్యూలో పెట్టి మందు బస్తాలు కొనే పరిస్థితి కానీ తెలంగాణా ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ఆ పరిస్థితి లేదన్నారు.కాంగ్రెస్ పార్టీకి రైతులంటే చులకన ఎందుకని ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్రం రైతులు పండించిన పంటను చివరి గింజ వరకు కొంటుందని రైతుల కోసం రైతుబంధు, పెట్టుబడి సహాయం అందించడం జరుగుతుందన్నారు.సౌభాగ్య లక్ష్మి పథకం కింద డ్వాక్రా గ్రూప్ మహిళలకు 3వేల రూపాయల జీవన భృతి అందించడం జరుగుతున్నారు. మెదక్ నియోజకవర్గన్ని చిన్న కుర్రాడి చేతిలో పెడితే చిక్కడు దొరకడని వ్యాఖ్యానించారు.అందరూ ఆలోచించి ఆడబిడ్డగా ఆశీర్వదించి నన్ను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి యమునా జయరాం రెడ్డి,సర్పంచ్ లు రజిని,ప్రభాకర్,ల తో పాటు నాయకులు పాల్గొన్నారు.

# అవినీతి నాయకులకు... ఓటుతో సమాధానం చెప్పాలి..!

## కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పిలుపు

మొదటిపేజీ తరువాయి...

పటాన్ చెరు/ సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; రాష్ట్రంలో అవినీతి, కబ్జాకోర్ పాలన సాగుతుందని అలాంటి ప్రభుత్వాన్ని,నాయకులను ఉపేక్షిస్తే రాష్ట్రం దారిద్రరేఖకు దిగువకు జారిపోతుందని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు.శనివారం పటాన్చెరులో నిర్వహించిన బిజెపి సకలజనుల విజయ సంకల్ప సభ కు విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ఒకసారి బిజెపి పార్టీని నమ్మి నమ్మి ఓటు వేయాలని, దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని తెలంగాణలో చేస్తామన్నారు.10 సంవత్సరాలుగా రాష్ట్రంలో అవినీతి, కుటుంబ పాలన సాగుతుందని దుయ్యబట్టారు.పటాన్ చెరు ఎమ్మెల్యే 2000 ఎకరాల భూమిని కబ్జా చేసిన ఘనత సాధించారని,ఇక ఆయనకు వీఆర్ఎస్ ఇచ్చి ఇంటికి పంపే సమయం ఆసన్నమైందని అన్నారు.ప్రజలు ఒక్కసారి ఆదమర్చి ఓటు వేస్తే ఐదు సంవత్సరాలు గోస పడాల్సి వస్తుందని అన్నారు.ప్రజలు ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును సద్వినియోగించుకోవాలని కోరారు.పటాన్ చెరు లో రెండుసార్లు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గం కబ్జాల మయంగా మార్చారని ఆరోపించారు.ఈనెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో పటాన్ చెరు నియోజకవర్గ బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న నందీశ్వర్ గౌడ్ ని గెలిపించాలని కోరారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉన్నందువల్ల దేశంలోని బడుగు,బలహీన వర్గాలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో కల్లి, బుల్లి కథలు చెప్పే నేతలను నమ్మరాదని అన్నారు.గతంలో ఒకసారి ఎమ్మెల్యేగా చేసిన నందీశ్వర్ గౌడ్ సేవలు ప్రస్తుతం పటాన్ చెరు నియోజకవర్గానికి ఎంతో అవసరమని అన్నారు.త్వరలోనే పటాన్ చెరు నియోజకవర్గం పట్టణ ప్రాంతంగా మారుతున్న సందర్భంగా వైవిద్య భరిత పథకాలు ప్రవేశపెట్టనున్నామని అన్నారు.బిజెపి మేనిఫెస్టో చూసి నందీశ్వర్ గౌడ్ ని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సభలో నియోజకవర్గ బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పటిష్టమైన... 'బందోబస్తు'



మొదటిపేజీ తరువాయి... ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఇక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సభకు వచ్చే ప్రజలు, ప్రజాప్రతినిధులు విధి నిర్వహణలో ఉండే పోలీసుల సలహాలు సూచనలు పాటించాలని తెలిపారు. వాహనాలను పార్కింగ్ ప్రదేశాలలో పార్కు చేయాలని రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలను పార్కు చేయవద్దని తెలిపారు. అడిషనల్ డీసీపీలు, ఏసీపీలు, సిఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బందితో 6 సెక్టార్లుగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దుంపలపల్లి, చికోడ్, రామక్కపేట, ఆకారం ఎనగుర్తి, తదితర గ్రామాల వైపు నుండి వచ్చే వాహనదారులు టీటీడీ కళ్యాణ మండపం పక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలో వాహనాలు పార్కు చేసుకోవాలని, భూంపల్లి, కాజీపూర్, చేగుంట నార్సింగ్ మండలాల వైపు నుండి వచ్చే తదితర గ్రామాల వాహనదారులు రెడ్డి ఫంక్షన్ హాల్ పక్కన ఉన్న కుడి వైపు, ఎడమ వైపు ఉన్న ఖాళీ ప్రదేశంలో వాహనాలు పార్కు చేసుకోవాలని, అప్పనపల్లి, పెద్ద చీకోడ్, తిమ్మాపూర్, మిడిదొడ్డి, తొగుట, దౌల్తాబాద్, మండలాల వైపు నుండి వచ్చే వాహనదారులు దుంపలపల్లి చెరువు కట్ట కింద ఉన్న ఖాళీ ప్రదేశంలో వాహనాలు పార్కు చేసుకోవాలని తెలిపారు. అక్బర్ పేట భూంపల్లి, చేగుంట, నార్సింగ్, రాయపోల్, దౌల్తాబాద్, మండలాల నుండి వచ్చే వాహనదారులు అక్బర్ పేట కూడవెల్లి బ్రిడ్జి దాటిన తర్వాత చౌదర్పల్లి కమాన్ నుండి దుబ్బాక మీటింగ్ ప్రదేశానికి చేరుకోవాలని, మిరుదొడ్డి, తొగుట మండలాల నుండి వచ్చే వాహనదారులు ధర్మారం, దుంపలపల్లి గ్రామాల మీదుగా దుబ్బాక మీటింగ్ ప్రదేశానికి చేరుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీలు అందె శ్రీనివాస్ రావు, ఎస్ మల్లారెడ్డి, రాంచందర్రావు, సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు సురేందర్ రెడ్డి, రమేష్, చంద్రశేఖర్, రవీందర్ రాజు, ప్రసన్న కుమార్, శ్రీనివాస్, సీఐలు, కృష్ణ, ఎస్బి ఇన్స్పెక్టర్ రఘుపతి రెడ్డి, దుబ్బాక ఎస్ఐ గంగరాజు, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిజెపి పార్టీలు...

## తెలంగాణలో తమ గ్రాఫ్‌ను కోల్పోయాయి

- కేసిఆర్ పాలనలో హైదరాబాద్ విశ్వనగరంగా విలసిల్లుతున్నది
- ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుంది
- కేసిఆర్ నాయకత్వంపై తెలంగాణ ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉంది.. బి.వినోద్ కుమార్.
- హుస్నాబాద్ ను అభివృద్ధి చేశా, ఆశీర్వదించండి



కోహెడ మేజర్ న్యూస్ :హుస్నాబాద్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బి వినోద్ కుమార్ లు విలేకరుల సమావేశం నిర్వహించారు.సతీష్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ ను ఈ తొమ్మిదన్నర ఏళ్లలో గణనీయంగా అభివృద్ధి చేశానని త్రాగునీరు, సాగునీరు ఇబ్బందులను దూరం చేస్తూ మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ మంచినీళ్లు, మిషన్ కాకతీయ ద్వారా 465 చెరువులు మరమ్మతులు చేసుకున్నామని, నియోజకవర్గంలో 17 చెక్ డ్యాములు నిర్మించాము, దేవాదుల, మిడ్ మానేరు నుండి నియోజకవర్గానికి సాగునీరు అందిస్తున్నామని, 16 విద్యుత్ సబ్‌స్టేషన్లు, ప్రభుత్వ ఆసుపత్రి మాతా శిశు సంరక్షణ కేంద్రం, ప్రతి5వేల ఎకరాలకు ఒక రైతు వేదిక నిర్మాణం చేసి రైతులకు వ్యవసాయానికి సంబంధించిన సలహాలు ఇప్పిస్తున్నామని, కరోనా సమయంలో విశేష సేవలు అందించాము, స్వయంగా నేను కరోనా బారినపడి ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డాను హుస్నాబాద్ ప్రజల ఆశీర్వాదంతో అభివృద్ధిలో ముందుకు వెళుతున్నానని ఈనెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి, ఈవీఎం మిషన్ పై నాలుగో నెంబర్ కారు గుర్తు ఉంటుందని ప్రజలందరూ ఆశీర్వదించాలని సతీష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బి. వినోద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణను సాధించిన కేసీఆర్ అభివృద్ధికి గట్టి పునాది వేశారని కేసిఆర్ పాలనలో రాష్ట్రం ఎలాంటి అలజడి లేకుండా సుభిక్షంగా సంతోషంగా ఉందని ఉమ్మడి రాష్ట్రంలో కొట్లాటలు, కల్లోలిత పరిస్థితులు ఉండేవని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఇప్పటివరకు రాజకీయ వైరుధ్యం లేదు, స్నేహపూర్వక వాతావరణం ఉండేదని రాజకీయాలలో ప్రత్యర్థులు ఉండాలి కానీ శత్రుత్వం ఉండవద్దని రాజకీయాలను ప్రజలకు సేవ చేయడానికి ఉపయోగించాలని కొంతమంది ప్రతిపక్ష పార్టీల నాయకులు ఆలోచించాలని హితవు పలికారు. గులాబీ పార్టీ క్రమశిక్షణ కలిగిన నైతిక విలువలు కలిగిన నాయకులు కార్యకర్తలను కలిగి ఉందని ప్రజాసేవే బీఆర్ఎస్ పార్టీకి పరమావధి అని బి. వినోద్ కుమార్ అన్నారు.కాంగ్రెస్, బిజెపి పార్టీలు తెలంగాణలో తమ గ్రాఫ్ ను కోల్పోయాయి కానీ తమ అంగ బలం,అర్థ బలంతో ఊహాజనతమైన, గోబెల్ ప్రచారాలను చేస్తూ ఈవెంట్ మేనేజ్మెంట్ లెక్క పోల్ మేనేజ్మెంట్ వ్యవస్థను నడుపుతున్నాయని జాతీయ పార్టీలమని చెప్పుకునే ఆ పార్టీలు ప్రజల విశ్వాసాన్ని ఎప్పుడు కోల్పోయని, ఇప్పుడు తెలంగాణలో అభివృద్ధి చేస్తామని వస్తున్న ఆయా పార్టీలు వారు పాలించే రాష్ట్రాలలో ఈ పథకాలు ఎందుకు అమలు చేయడం లేదని అక్కడ చేసి చూపించి మన దగ్గరికి వచ్చి చెప్పాలన్నారు.తెలంగాణ తెస్తామన్నాం తెచ్చి చూపించాం, కోటి ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టులు కట్టాం, సంక్షేమ పథకాలలో దేశానికి ఆదర్శంగా ఉన్నాం ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా 35 మెడికల్ కాలేజీలు నిర్మించాం ప్రతి సంవత్సరం పదివేల మంది డాక్టర్లను సమాజానికి అందిస్తున్నామని తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అభివృద్ధి, సంక్షేమంలో నెంబర్ వన్ స్థానంలో ఉందని స్వయంగా నీతి అయోగ్ అభినందిస్తూ ఉంటే ప్రతిపక్ష పార్టీ నాయకులకు మింగుడు పడడం లేదని వినోద్ కుమార్ ధ్వజమెత్తారు.ఈనెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని కేసిఆర్ ముఖ్యమంత్రిగా ప్రభుత్వం ఏర్పడడం ఖాయం, హుస్నాబాద్ నియోజకవర్గం నుండి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా సతీష్ కుమార్ గెలవడం ఖాయమని బి.వినోద్ కుమార్ ఘంటాపథంగా తెలియజేశారు.

# ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి

- జిన్నారం మండలంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి రోడ్ షో
- తరలివచ్చిన స్థానిక ప్రజలు ఆత్మీయ స్వాగతాలు
- ప్రతిపక్షాలను నమ్మితే మోసపోతం

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



జిన్నారం మేజర్ న్యూస్:కాంగ్రెస్ పార్టీకి 50 ఏళ్ల పాటు అధికారం అప్పగిస్తే ప్రజా సంక్షేమ కార్యక్రమాలను తుంగలో తొక్కి అవినీతి అరాచకం రాజ్యమేలిందని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం జిన్నారం మండల పరిధిలోని దువ్వగుంట, మాదారం, కొడకంచి, మంత్రి కుంట, కొర్లకుంట, నల్తూరు, లక్ష్మీపతి గూడెం, చౌదరి గూడెం, వావిలాల, గడ్డపోతారం, అలీనగర్, కిష్టయ్య పల్లి, కాజిపల్లి తదితర కాలనీలలో బిఆర్ఎస్ పార్టీ పటాన్చెరు అభ్యర్థి స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి రోడ్ షో నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. దశాబ్ది కాలంలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఇల్లు సంక్షేమంతో ప్రతి గ్రామం అభివృద్ధితో కలకలలాడుతోందని తెలిపారు. ప్రతి రేషన్ కార్డుదారునికి సన్నబియ్యం, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆసరా పెన్షన్లను ఐదు వేల రూపాయలకు పెంచడంతోపాటు వివిధ రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టబోతున్న సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.అస్థిరత పాలనకు చిరునామాగా నిలిచే కాంగ్రెస్ పార్టీని, మతోన్మాదంతో ఉరకలెత్తుతున్న బిజెపి పార్టీలకు గుణపాఠం చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.జిన్నారం మండలంలో ప్రతి గ్రామానికి ఇచ్చిన హామీని పూర్తి చేయడంతో పాటు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు రాజేష్ గ్రామ కమిటీల అధ్యక్షులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పలు పార్టీలకు గుడ్... బై చెప్పి కారెక్కిన కార్యకర్తలు

## పార్టీలోనికి ఆహ్వానిస్తున్న రాధాకృష్ణ శర్మ



జగదేవపూర్,మేజర్ న్యూస్ : అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి.మండల కేంద్రానికి చెందిన పలు పార్టీల కు చెందిన పలువురు 30 మంది కార్యకర్తలు కాంగ్రెస్ ,బీజేపీ పార్టీకి గుడ్ బాయ్ చెప్పి జగదేవపూర్ మండల బి ఆర్ ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ రాధాకృష్ణ శర్మ క్షేమం సమక్షంలో కారు పార్టీలో చేరారు .వారికి కండువాని కప్పి పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పది సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధిని చూసి పార్టీ మారుతున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పండుగట్ల శ్రీనివాస్ గౌడ్, జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి,ఆత్మ కమిటీ చైర్మన్ గుండ రంగారెడ్డి, ఎంపీటీసీ కవితా శ్రీనివాస్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు ఎక్బాల్, జగదేవపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ధ నాగరాజు, వార్డు సభ్యులు మహేష్, అలీం, తదితరులు ఉన్నారు

# కారు గుర్తుకు ఓటేయండి క్రాంతి కిరణ్‌ను గెలిపించండి



రేగోడు మేజర్ న్యూస్ :కారు గుర్తుకు ఓటేయండి ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ ను గెలిపించండి అని శనివారం మండల కేంద్రమైన

రేగోడు లో స్థానిక సర్పంచ్ బాదన పల్లి నర్సింలు,రాజ్ కమల్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ మెనీ ఫెస్టో లోని పథకాలను ఓటర్ల కు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలోపార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు .

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, శ్రీమతి పడిగే లత భర్త పడిగే నర్సింలు గారి ఇల్లు ఇంటి నెం. 18-17/2, లైబ్రరి దగ్గర నర్సాపూర్ పట్టణంలోని గల ఇంటికి సంభందించిన లింక్ డాక్యుమెంట్ నెం. 224/2013 తేది: 30.03.2013 చిత్తం రాధ భర్త యెల్లయ్య మరియు 1995/2004 తేది:26.05.2004 చౌటి జగదీశ్వర్ తండ్రి అనంత స్వామి పేరున గల లింక్ డాక్యుమెంట్‌లుపోయినవి. ఎవరికైనను దొరికినట్లయితే క్రింద చూపబడిన సెల్ నం.9491994287నకు ఫోన్ చేయగలరని మనవి.

ఇట్లు
పడిగే లత భర్త పడిగే నర్సింలు
ఇంటి నం.18-17/2,
నర్సాపూర్, మెదక్ జిల్లా
సెల్ నం. 9491994287

# ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమం

సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : మెద్వన్ , యమ్,డి,వై, యాఫ్, మరియు యమ్, యస్,ఐ , అద్వర్యంలో గృహకార్జ్య యూనియన్ అధ్యక్ష కార్యదర్శులకు ఓటు హక్కు వినియోగం పె అవగాహన కార్యక్రమం నిర్వహంచడ జరిగింది ఇ కార్యక్రమానికీ ముఖ్య అతిథి జిల్లా పరిషత్ కార్య నిర్వాహణ అధికారి ఎల్లయ్యా రావడం జరిగింది ఆయన మల్లాడుతు ఎలాంటి ప్రభావాలి లోగకుండా నవంబర్ 30 న జరిగే అన్నికలో నిజాయితిగా ఓటు వేయమని ప్రతీ?కరు ఓటు వేయాలని అభిక్రుతి పతంలో ముందుకు తీసుకొనిపోయి నిజాయితి నాయకులను ఎనుకోవాలని పౌర్రుని






అస్థిత్వానికి ప్రతీక ఓటు అని అన్నికాలలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒకరు వినయోగించుకోవాలని పార్లరమేతరి ప్రజా స్వయ్యదేశంలో ప్రతి ఒకరు కాపాడాలని అన్నారు మెడ్వ్న డెరెక్టర్ హెచ్ మధుసూదన్ రెడ్డి గారు మల్లాడుతు మీ అమూల్యమేనా ఓటు హక్కుని డబ్బులకి ప్రభోబాలకి లొంగ కుండా నిజాయితిగా ప్రతి ఒకరు యూనియన్‌లో ఉన్నా ప్రతివారు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు సిడబ్లూసి సభ్యుడు వెంకటేశం మాట్లాడుతూ ఓటు అలా వేయాలి అనే దాని గురించి చేపరు ఈ కార్యక్రమంలో గృహ కర్మకులు 90 మంది అలాగే మేడ్వాన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఇచ్చిన 6 గ్యారంటీలు పక్కా

- అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపుతాం
- దళిత బంధు బీసీ బందు అమలులో టిఆర్ఎస్ విఫలం
- కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం
- మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి



జగదేవపూర్,మేజర్ న్యూస్ : గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తూముకుంట నర్సారెడ్డికి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించి గజ్వేల్ నియోజకవర్గం ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి శనివారం రోజున పీర్లపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి ప్రజలను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తూము కుంట నర్సారెడ్డి ని 30వ తారీఖున జరగబోయే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ గడపగడపకు తిరిగారు. అంతే కాకుండా గజ్వేల్ నియోజకవర్గం లో ఏ ..గడపకు వెళ్లిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తామని చెప్పడమే కాకుండా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తప్ప వేరొక పార్టీకి ఓటు వేయమని వచ్చే ఎన్నికల్లో కారు పార్టీని ఊడించి దొరల పార్టీకి బుద్ధి చెబుతామని .కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి వస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలకు జనాలు నీరాజనాలు పలుకుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చాక కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన ఆరు పథకాలను పక్కాగా అమలు చేస్తామని వారికి వివరిస్తున్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో జరిగినటువంటి దగాను ప్రజలకు వివరిస్తు ఇచ్చిన హామీలల్లో ఏ ఒక్కటి అమలు కాలేదని నిరుద్యోగులకు ఉద్యోగులు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రావడం ఖాయమని ఇచ్చిన 6 గ్యారంటీలను కూడా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో పీర్లపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేతకిలో సోమవారం కార్తీక మాస కల్యాణోత్సవం



ఝరాసంగం,మేజర్ న్యూస్ :దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగంలోని కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం కార్తీక మాస కల్యాణోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో శశిధర్ తెలిపారు. ప్రతి సంవత్సరం కార్తీకమాసం సందర్భంగా ఆలయంలో స్వామివారి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఈసారి కూడా కల్యాణోత్సవాన్ని భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.సోమవారం ఉదయం గంటలకు 11:45 నిమిషాలకు కల్యాణోత్సవాన్ని కనుల పండుగ గా కొనసాగుతుందన్నారు. అదే రోజు సాయంత్రం 5:45 గంటలకు ఆలయ అమృత గుండంలో దీపారాధన, గంగ హారతి మహోత్సవం వైభవంగా చేపట్టడం జరుగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఈవో శశిధర్ కోరారు.

# బొల్లారం మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ గడప గడపకు ప్రచారం

జిన్నారం మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ 6గ్యారంటీ పథకాలను వివరించి చేతి గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరిన బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు పి.జైపాల్ రెడ్డి బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీ నగర్, మల్లన్న బస్తీలో బొల్లారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.జైపాల్ రెడ్డి ఓటరు మహాశయులకు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలను వివరించి తమ అమూల్యమైన ఓటును చేతి గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొత్వాల్ కృష్ణారెడ్డి, సీనియర్ నేత శివ సాయి జెట్లింగ్,కి ఆప్షన్ సభ్యులు మునీర్, ఇమ్రాన్ అమీర్,సోహైల్ పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.



# త్వరలో బీఆర్ఎస్‌కు భారీ షాక్

## జాతీయ పార్టీలోకి వేల సంఖ్యలు చేరికలు



కొండపాక వెదర్ న్యూస్ : రెండు మూడు రోజుల్లో బి ఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగలనుంది భారీగా వేల సంఖ్యలో ఓ జాతీయ పార్టీలోకి చేరుతున్నామని సిరిసిల్ల గండ్ల గ్రామ సర్పంచ్ గూడెపు లక్ష్మారెడ్డి అన్నారు శనివారం మండల పరిధిలోని సిరిసినగండ్ల గ్రామంలో మార్పడగా ఎంపిటిసి పత్తి ఆంజనేయులుతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు బి ఆర్ ఎస్ మోసపూరితమైన పార్టీ అని బూరెడి మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన తెలిపారు రైతులు ఆరు నెలలు కష్టపడి పండించిన పంట వర్షాలకు తడిసి ముద్దయిన ఏ నాయకులు పట్టించుకునే పాపా నా పోలేదని ఆయన మండిపడ్డారు ఓట్ల కోసం మాత్రం కోట్లు ఖర్చుపెట్టి ప్రజల సొమ్మును వృధా చేస్తున్నారని ఇలాంటి నాయకులకు ఈ నెల 30న జరిగే ఎన్నికలలో రైతులు యువకులు మేధావులు ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పవలసిన అవసరం ఆసన్నమైందని ఆయన అన్నారు రెండు మూడు రోజులలో మండలంలోని ప్రజా ప్రతినిధులతో పాటు మూడు వేల మందితో జాతీయ పార్టీ నాయకుని సమక్షంలో పార్టీలో చేరానున్నట్లు ఆయన తెలిపారు బి ఆర్ఎస్ పార్టీ వల్ల ఎవరికి ఏం ఒరిగింది లేదని వారి కుటుంబం మాత్రమే బాగుపడదు తప్ప పేదలకు మాత్రం చేసింది శూన్యమని ఆయన అన్నారు వచ్చే ఎన్నికల్లో బి ఆర్ఎస్ ను ఓడించడమే తమ లక్ష్యమని ఆయన తెలిపారు

# కేతకిలో మాజీ డీజీపీ దినేష్ రెడ్డి పూజలు

ఝరాసంగం, మేజర్ న్యూస్:ఝరాసంగం శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయంలో రాష్ట్ర మాజీ డీజీపీ దినేష్ రెడ్డి శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సిబ్బంది దినేష్ రెడ్డికి పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో కేతకి సంగమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. తదనంతరం అర్చకులు ఆలయ సిబ్బంది దినేష్ రెడ్డిని శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి సత్కరించారు.



# కేసీఆర్ హయాంలో రాష్ట్రమంతా సస్యశ్యామలం

**– ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి**
**– కేసీఆర్ కి మద్దతుగా విస్తృత ప్రచారం**





గజ్వేల్, మేజర్ న్యూస్; ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రాష్ట్రమంతా సస్యశ్యామలంగా మారిందన్నారు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి. గజ్వేల్ మండలం కొల్గురు, అహ్మదీపూర్, షేర్ పల్లి, దిలాల్పూర్, ధర్మారెడ్డి పల్లి గ్రామాల్లో సీఎం కెసిఆర్ కు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ వంటేరు ప్రతాపరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలకుల పాలనలో నీళ్ళకు కరువు ఉండేదని తెలంగాణ ప్రభుత్వం వచ్చినంక సీఎం కేసీఆర్ గోదావరి నీళ్లు తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్రమంతా సస్యశ్యామలం చేసిండన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల పంటలు ఎండిపోయి రైతులు కష్టాలను చూసిన ముఖ్యమంత్రి కేసీఆర్ గోదావరి నీళ్లు తెచ్చి రైతుల పొలాలకు నీళ్లు అందించి రైతుల కష్టాలను తీర్చండని అన్నారు. కెసిఆర్ తెలంగాణ బాగుండాలని యాగాలు చేసి యాదగిరిగుట్ట పునర్నిర్మాణము చేసిండని గోదావరి నీళ్లు తీసుకొచ్చి ఇంటింటికి మంచినీళ్లు ఇస్తే గోదావరి నీళ్లతో పుణ్యస్నానాలు చేసి పాపాలను తొలగించుకున్నారని అందుకే కెసిఆర్ పాలనలో పుష్కలంగా పంటలు పండుతున్నాయని కరువు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎంపీపీ అమరావతి, జెడ్పిటిసి పంగ మల్లేశం, ప్రజా ప్రతినిధులు మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు టిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# సి– విజిల్ ఆప్ ద్వారా ఫిర్యాదు చేయాలి

**జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్.**



సిద్దిపేట ప్రతినిది, మేజర్ న్యూస్ : ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన జరిగితే సి-విజిల్ ఆప్ ద్వారా ఫిర్యాదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ శనివారం రోజున ఒక ప్రకటనలో జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శాసనసభ ఎన్నికలలో మద్యం, మందు మరియు ఇతర ప్రలోభాలు ఓటర్లను ప్రభావితం చేయకుండా ఎన్నికల సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జరుగుతున్న కృషిలో ప్రజలు భాగస్వామ్యం కావాలని అన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరిగితే ప్రజల ద్వారా నేరుగా ఫిర్యాదులను చేసేందుకు సి-విజిల్ యాప్ ను ఎన్నికల సంఘం రూపొందించిందని ఆ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని మద్యం, మాదక ద్రవ్యాల పంపిణీ, నగదు పంపిణీ, ప్రజల ఆస్తులను పాడు చేయడం, ప్రలోభ పెట్టే వస్తువుల పంపిణీ, ఓటర్లను బెదిరించడం తదితర ఎన్నికల నిబంధన ఉల్లంఘనలను రికార్డు చేసి సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేస్తే 100 నిమిషాల్లో ఎన్నికల అధికారులు స్పందించి యాక్షన్ తీసుకుంటారని ఆ ప్రకటనలో తెలిపారు.

# పీఠాధిపతులచే గోపూజ గురు వందనం





కొండపాక మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ఆనంద నిలయము ఆవరణలో ఏర్పాటుచేసిన ఉమా రామలింగేశ్వర ఆలయంలో ఏర్పాటు చేసిన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పీఠాధిపతులు పుష్పగిరి పీఠాధిపతి జగద్గురువులు విద్యాసంకరభారతి స్వామి విద్యా శంకర భారతి స్వామి గోపూజ నిర్వహించి వారు రాజగోపురం ద్వారా పూజ చేసుకుంటూ నువ్వు ప్రవేశించారు అనుగ్రహ భాషణం తర్వాత డాక్టర్ కె.వి రమణ చారి ఐఏఎస్ రిటైర్డ్ గుడి చైర్మన్ మాట్లాడారు అనంతరం యజ్ఞప్రవేశము నవగ్రహవాస్తు కాలస స్థాపన యానం చండి పారాయణం మాధవనంద సరస్వతి పీఠాధిపతులు కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాలు అందజేశారు విగ్రహాల కు జలాధి వాసం నిర్వహించారు

# పీఠాధిపతులచే గోపూజ గురు వందనం



కొండపాక మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఆనంద నిలయము ఆవరణలో ఏర్పాటుచేసిన ఉమా రామలింగేశ్వర ఆలయంలో ఏర్పాటు చేసిన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పీఠాధిపతులు పుష్పగిరి పీఠాధిపతి జగద్గురువులు విద్యాసంకరభారతి స్వామి విద్యా శంకర భారతి స్వామి గోపూజ నిర్వహించి వారు రాజగోపురం ద్వారా పూజ చేసుకుంటూ నువ్వు ప్రవేశించారు అనుగ్రహ భాషణం తర్వాత డాక్టర్ కె.వి రమణ చారి ఐఏఎస్ రిటైర్డ్ గుడి చైర్మన్ మాట్లాడారు అనంతరం యజ్ఞప్రవేశము నవగ్రహవాస్తు కాలస స్థాపన యానం చండి పారాయణం మాధవనంద సరస్వతి పీఠాధిపతులు కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాలు అందజేశారు విగ్రహాల కు జలాధి వాసం నిర్వహించారు.

# 27న సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

**– టిఎస్ఎంఎస్ఐడిసి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్.**



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : రేపు సంగారెడ్డిలో నిర్వహించే సీఎం కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు టిఎస్ఎంఎస్ఐడిసి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ సంగారెడ్డి రానున్న నేపథ్యంలో ప్రతి కార్యకర్త ప్రతి వార్డులో ,గ్రామాలలో పర్యటించి పెద్ద ఎత్తున జనసమీకరణ చేయాలని అన్నారు. ప్రతిపక్షాలకు కండ్లు తిరిగేలా సంగారెడ్డి గులాబీ మయం కావాలన్నారు. స్థానిక నేతలతో కలిసి సభ ఏర్పాట్లను పరిశీలించారు. నిర్వాహకులకు పలు సూచనలు సలహాలు చేశారు.. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు విజేందర్ రెడ్డి బొంగుల రవి నరసింహులు వెంకటేశ్వర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# 108 వాహనంలో హై రిస్క్ డెలివరీ



రేగోడు సూర్య – మేజర్ న్యూస్ :మండల కేంద్రమైన రేగోడు ప్రథమిాక ఆసుపత్రికి శుక్రవారం సాయంత్రం నీరూడి మమత ప్రసావమ్ కోసం ఆస్పత్రికి రాగ అత్యవసర చికిత్స అవసరం ఉందని ఆస్పత్రి వైద్యులు మెదక్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి రేఫర్ చేయడంతో 108వాహనంలో మమతను తరలించారు.ఆమె ప్రసవం 108లో అయినట్లు పైలెట్ మహేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా పైలెట్ మాట్లాడుతూ యూసుపెట్ –కొత్తపల్లి మధ్యలో నొప్పులు రావడంతో ఈఎన్ టి రాజక్ ప్రసూతి చేయడం జరిగిందని తెలిపారు.ఆమె మగ బిడ్డను జన్మించడం జరిగిందని తల్లి బిడ్డ క్షేమంగానే ఉన్నారని వారికి మెదక్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని పైలెట్ మహేశ్వర్ విలేకరులతో తెలిపారు .108 సిబ్బందికి ఆమె భర్త నంద కుమార్ కృతజ్ఞతలు తెలిపారు .

# బిఆర్ఎస్ అభ్యర్థికి అభివృద్ధి ప్రణాళికే లేదు.

- మైనంపల్లి కొరివిపల్లి ఆసుపత్రి నిర్మించి ఓట్లు అడగాలి .
- ప్రాణం ఉన్నంతవరకు ప్రజల పక్షానే పోరాడుతాం బిజెపి మెదక్ అభ్యర్థి పంజా విజయ్ కుమార్ .



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; పది సంవత్సరాలుగా మెదక్ ఎమ్మెల్యేగా పరిపాలన సాగించిన పద్మాదేవేందర్ రెడ్డికి అభివృద్ధి ప్రణాళికనే లేదని బిజెపి అభ్యర్థి పంజా విజయ్ కుమార్ ఆరోపించారు మైనంపల్లి హనుమంతరావు గతంలో మెదక్ ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు తన సొంత గ్రామం అయిన కొరివి పల్లి లో వంద పడకల ఆసుపత్రి నిర్మిస్తానని ప్రజలకు ఇచ్చిన హామీని విస్మరించి మరోమారు మెదక్ నియోజకవర్గ ప్రజలను మోసం చేస్తున్నారని విజయకుమార్ అన్నారు మైనంపల్లి హనుమంతరావు కొరివి పల్లి లో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేయించి ఆసుపత్రిలో తన కొడుకు డాక్టర్ రోహిత్ చే వైద్యం చేయించి ఎమ్మెల్యే గా పోటీ చేయించి ఉంటే బావుండేది అన్నారు తాను ఇతర పార్టీలకు అమ్ముడుపోయినట్లుగా మెదక్లో జరుగుతున్న ప్రచారం అవసరమన్నారు మెదక్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ముందుకు వచ్చిన తాను తన కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు ఒకే మాటపై కొనసాగుతానని అన్నారు శనివారం మెదక్లో బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ మెదక్ జిల్లా ఎన్నికల పరిశీల కొడుకు ఈశ్వర్ సింగ్ ఠాగూర్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ మెదక్లో మెడికల్ కళాశాల నిర్మాణం కోసం ఆగమేఘాలపై శంకుస్థాపనలు చేసిన హరీష్ రావు ఎమ్మెల్యే పద్మ ప్రజలను మరో మారు మోసం చేశారన్నారు మెదక్లోని ఏరియా ఆసుపత్రి లో వంద పడకల సామర్థ్యం మాతా శిశు సంక్షేమ ఆస్పత్రిలో మందపాకల సామర్థ్యం ఉంటే రెండూ కలిపి 200 సామర్థ్యం కలిగిన ఆసుపత్రి మెదక్ లో ఉందని అబద్ధాన్ని ప్రచారం చేస్తున్నారన్నారు మెదక్ జిల్లా కేంద్రంగా ఒకే చోట 300 పడకల సామర్థ్యం గల ఆసుపత్రి ప్రజా అవసరాల కోసం ఉండాల్సి ఉండగా అలాంటివి సౌకర్యాలు లేకుండా అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు పట్టణంలోని అంతర్గత రోడ్లన్నీ గుంతల మయంగా మారిపోయాయన్నారు రోడ్ల నిర్మాణంలో వారికి చిత్తశుద్ధి లేదన్నారు మైనంపల్లి హనుమంతరావు మెదక్లో ఎమ్మెల్యేగా చేసి మెదక్ ప్రాంతాన్ని ఎలాంటి అభివృద్ధి చేయకుండా మల్కాజిగిరి కి పారిపోయారని ఆరోపించారు మల్కాజ్గిరిలో ప్రజలు తరిమికొట్టే పరిస్థితి ఉన్నందున మరోసారి మెదక్ పై పడ్డారని మైనంపల్లి పై ఆరోపణలు చేశారు తనకు స్థానికంగా అన్ని సమస్యలపై అవగాహన ఉందన్నారు తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే అన్ని రంగాల అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు వీణ నందా రెడ్డి రాజశేఖర్ నాయన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## సంగారెడ్డి నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులిమామిడి రాజకు

## మద్దత్తుగా బీజేవైఎం ఆధ్వర్యంలో

# 1000మందితో భారీ బైక్ ర్యాలీ.



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి నియోజక వర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న పులిమామిడి రాజన్నకు మద్దతుగా ఈ రోజు బీజేవైఎం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పవన్ ముదిరాజ్ గారి ఆధ్వర్యంలో కిష్టయ్య గూడెం రేణుక ఎల్లమ్మ దేవాలయము నుండి దాదాపు 1000బైకులతో భారీ ర్యాలీగా ప్రారంభమై ప్రెస్ క్లబ్ బైపాస్ రోడ్, సంగారెడ్డి వయా మల్లాపూర్ లీ రోడ్, రాజంపేట్ , అస్తబల్, ఓల్డ్ బస్టాండ్, భవాని మందిర్ కింది బజార్, శివాజీ నగర్ లాల్ సాబ్ గడ్డ, ఓల్డ్ బస్ స్టాండ్ , కల్వకుంట నటరాజ్ థియేటర్, జీన్స్ కార్నర్, రోడ్ నీలీ 3 విద్యా నగర్ బై పాస్ రోడ్ నుండి చివరకు ప్రెస్ క్లబ్ సంగారెడ్డి వరకు బీజేవైఎం కార్య కర్తలు, మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని తదనంతరం బీజేవైఎం నాయకులు మాట్లాడుతూ ఈ సారి సంగారెడ్డి గడ్డపై పులిమామిడి రాజన్నగారి నాయకత్వంలో బీజేపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పని చేస్తామని సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ బిఆరెస్ పార్టీల అభ్యర్థులను చూసి విసుగెత్తిపోయారని కచ్చితంగా ఈసారి సంగారెడ్డి గడ్డపై బీజేపీ జెండా ఎగురాబోతుందని ఇప్పటికే అన్ని సర్వేలు పులిమామిడి రాజన్న గెలవబోతున్నాడని చెప్పుండడంతో మిగతా అభ్యర్థులకు ముచ్చేమటలు పడుతున్న పరిస్థితి సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలు విజ్ఞులని ఈ సారి తెల్ల కాగితంలాంటి వ్యక్తి పులిమామిడి రాజన్నను భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుపుంచుకుంటామని ప్రజలు తెలుపుతున్నారని పేర్కొన్నారు ఇట్టి కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు రాకేష్ అసెంబ్లీ కన్వీనర్ ప్రవీణ్ యాదవ్,బీజేపీ నాయకులు కొత్లాపూర్ శ్రీనివాస్, తిరుమల్, ఆర్కే , బొట్టు వెంకన్న, తుల్జారం, చాపల హనుమంతు, అశోక్,సున్నం కృష్ణ, బీజేవైఎం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నరేంద్ర మోడీ సభను జయప్రదం చేయండి

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు కోసం భారత ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొననున్న మహాసభను జయప్రదం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ పిలుపునిచ్చారు శనివారం మెదక్ లో ఆయన విలేకరులతో మాట్లాడారు శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ లో ఆదివారం భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు ఈ సభలో గజ్వేల్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపు కోసం భారత ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు మధ్యాహ్నం ఒంటిగంటకు సభ ప్రారంభమవుతుందన్నారు మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నియోజకవర్గానికి 10,000 మంది చొప్పున కార్యకర్తలను తరలించనున్నట్లనే పేర్కొన్నారు బిజెపి జిల్లా నాయకులు కార్యకర్తలు ప్రజలు ఈ సభలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు



# కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదు

## ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేస్తా

## కాంగ్రెస్ నాయకుడు శివ సాయి జెట్ లింగం

జిన్నారం మేజర్ న్యూస్: కాంగ్రెస్ కార్యకర్తలను భయభ్రాంతులను గురి చేస్తే ఎన్నికల సంఘానికి పిర్యాదు చేస్తామని కాంగ్రెస్ నాయకుడు శివ సాయి జెట్ లింగం అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఇతర పార్టీలకు చెందిన కొంతమంది నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలను, ఓటర్ల ను ప్రలోభాలకు గురి చేస్తున్నారని తెలిపారు.ఇది పునరావృతం కాకుండా చూడాలని ఆయన అన్నారు.లేనిచో ఎన్నికల సంఘానికి పిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు.



# సదాశివపేటలో బిఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



సదాశివపేట మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా 17, 18 వార్డులలో ప్రత్యేకంగా మహిళలు స్వచ్చందంగా వచ్చి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చింత ప్రభాకర్ గారి గెలుపుకి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

రెండు వార్డులకు సంబంధించిన మహిళలు మరియు కౌన్సిలర్లు ఇలియాస్ షరీఫ్, వాజీద్ ఆధ్వర్యంలో ప్రతి గడపగడపకు వెళ్లి బిఆర్ఎస్ పార్టీ అమలు పరుస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చింతా ప్రభాకర్ గారిని గెలిపించి సంగారెడ్డి నియోజకవర్గం అభివృద్ధిలో సహకరించి కారు గుర్తుపై ఓటు వేసి చింత ప్రభాకరును గెలిపించగలరని కోరారు.

వార్డు సభ్యులు ఆదరణ స్పందన కచ్చితంగా ఈసారి కారు గుర్తుకు ఓటు వేసి చింత ప్రభాకర్ ని గెలిపించుకుంటామని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,మరియు అక్బర్ హుస్సేన్ ఆఫీస్ జలీల్ బాయ్ లతీఫ్ ప్రేమ్ మునిపల్లి రమేష్ జున్ను షరీఫ్ అయూబ్ ఖాన్ మరియు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# దేవస్థానాల నిర్మాణానికి భూమి పూజ



గజ్వేల్, మేజర్ న్యూస్; గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీలోని ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ దామరాంచ ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం దేవస్థానాల నిర్మాణానికి భూమిపూజ చేయడం జరిగింది. గ్రామంలో దేవస్థానాల కోసం కేటాయించిన భూమిలో మహంకాళి అమ్మవారి దేవస్థానం, ముత్యాలమ్మ దేవస్థానం, నల్లపోచమ్మ, దుర్గమ్మ మరియు మాతమ్మ దేవస్థానాల నిర్మాణాల కోసం భూమి పూజ చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ తెలిపారు. సర్పంచ్ వెంట ఎంపీటీసీ బింగి కనకలక్ష్మి లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ దొరగొల్ల లావణ్య శ్రీనివాస్, శంకర్, అంజగౌడ్ తదితరులు ఉన్నారు.

# గడప గడపకు మీ బిడ్డ నై వస్తున్న ఆశీర్వదించండి

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ పట్లోళ్ళ.సంజీవరెడ్డి





నారాయణఖేడ్ మేజర్ న్యూస్ ; ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కంగ్టి మండల్ గాజుల్ పడ్ సుక్కలు తీర్థం తూర్కావాడ గ్రామాలలో శనివారం కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీ సురేష్ శెట్కార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల పథకాలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అక్క చెల్లెళ్లకు కళ్యాణ లక్ష్మితో లక్ష రూపాయలతో పాటు తులం బంగారం పథకాలను ప్రజలకు వివరించి గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీపీ రమేష్ చౌహన్ పిఎసిఎస్ చైర్మన్ మారుతీ రెడ్డి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివ రాథోడ్ మాజీ ఎంపీపీలు మాధవ్ రావు పటిల్ దామ నాగన్న సర్పంచ్ లక్ష్మి నర్సప్ప ఎంపీటీసీ మరియమ్మ ఉప సర్పంచ్ గోపాల్ మాజీ జెడ్పిటిసి సర్దార్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు విఠల్ రెడ్డి పండరి రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోజి రెడ్డి యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ మాజీ అధ్యక్షులు వినోద్ పటేల్ రాంకిషన్ దావీద్ భాస్కర్ మాజీ ఎంపీటీసీ మస్తాన్, గౌస్ విఠల్ మే దీపక్ పటేల్ శంకర్ బలరాం పటేల్ మాజీ ఎంపిటిసి సురేష్ పటేల్ శివాజీ పటేల్ మై పత్తి రావు మారుతి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాజేందర్ గ్రామ ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కట్టింగ్, షేవింగ్ చేస్తూ చింతా ప్రభాకర్ కు మద్దతగా నాయి బ్రాహ్మణుల ప్రచారం



సంగారెడ్డి. మేజ న్యూస్:సంగారెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ కు మద్దతుగా సంగారెడ్డి నాయి బ్రాహ్మణులు ప్రచారం నిర్వహించారు. శనివారం సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ లో నాయి బ్రాహ్మణ యువజన సంఘం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ కు మద్దతుగా సెలూన్ టు సెలూన్ తిరుగుతూ ప్రతి సెలూన్ లో కట్టింగ్, షేవింగ్ చేస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ యువజన సంఘం అధ్యక్షులు చరణ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాతే నాయి బ్రాహ్మణలను గుర్తించిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం హెయిర్ సెలూన్ లకు ఉచిత కరెంటు, ఉచిత న్యూస్ పేపర్, బీసీ బంధు, డబుల్ రూమ్ లు, తదితరులు సంక్షేమ పథకాలు ఇచ్చారన్నారు. గత పాలకులు సెలూన్ షాపులకు కమర్షియల్ విద్యుత్ కనెక్షన్‌ను రద్దు చేయాలని 30 ఏళ్లుగా ప్రాధేయపడుతున్నా విస్మరించారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సమస్యను తెలంగాణ ప్రభుత్వం 19 నెలల్లోనే పరిష్కరించిందని గుర్తు చేశారు. నాయీ బ్రాహ్మణులకు తొలిసారి రాజకీయ ప్రాతినిథ్యం కల్పించిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కిందని, హైదరాబాద్ జీహెచ్ఎంసీ ఎన్నికలలో నాయీ బ్రాహ్మణులకు రెండు కార్పొరేటర్ టికెట్లను ఇచ్చిందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో సంగారెడ్డి నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ కు మద్దతు చేయడం జరుగుతుందని, చింతా ప్రభాకర్ ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఆకాశవేణి, నాయి బ్రాహ్మణ యువజన సంఘం ఉపాధ్యక్షులు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి రాము, గౌరవ మామిల్ల నాగభూషణం, అధ్యక్షులు లకుడారం మాణిక్ ప్రభు, దత్తాత్రేయ, వీరభద్ర అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి పది గంటల తర్వాత ఎన్నికల ప్రచారం చేస్తే కఠిన చర్యలు: ఎస్సై వెంకట్ రెడ్డి




రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల ఎస్సై వెంకట్ రెడ్డి శనివారం నాడు విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 30వ తేదీన అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో పలు పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులు,నాయకులు ,కార్యకర్తలు వారి గెలుపు కొరకు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహిస్తున్న తరుణంలో రాత్రి పది గంటల తర్వాత ఎవ్వరు కూడా ఎన్నికల ప్రచారం నిర్వహించకూడదని,అలాగే మద్యం,డబ్బులు,ఇతర వస్తువులు పంపిణీ చేస్తూ ప్రలోభాలకు గురిచేసిన ఏవైనా ఇల్లిగల్ ఆక్టివిటి చేసిన మఫ్టీలో తిరుగుతున్న సిబ్బంది ఫోటోలు, వీడియోలు తీసి ఆ వ్యక్తులపై ఎంసిసి వయోలేషన్ కింద కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# బిఆర్ఎస్ పార్టీ లోకి బిజెపి సీనియర్ నాయకుడు చేరిక



మనోహరాబాద్ మేజర్ న్యూస్ ; మనోహరాబాద్ మండలం జీడిపల్లి గ్రామం ఎఫ్.డి.సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు బిజెపి సీనియర్ నాయకుడు మోర భాస్కర్ బి ఆర్ ఎస్ పార్టీలోకి చేరడం జరిగింది. ఇందులో భాగంగా స్టేట్ సర్పంచ్ ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల్ మహిపాల్ రెడ్డి, జీడిపల్లి సర్పంచ్ రేఖ మల్లేష్ ముదిరాజ్ ,శేఖర్ ముదిరాజ్ ఈ కార్యక్రమంలో చోట కన్ కరాటే తెలంగాణ స్టేట్ చీఫ్ సాయి కుమార్ గారు, మాజీ వార్డు సభ్యుడు కుంట రాజుగారు తదితరులు పాల్గొన్నారు.

# ఖేడ్ అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యం

## గ్యాస్ సిలిండర్ రూపాయలు 400 లకే మహారెడ్డి భూపాల్ రెడ్డి



కల్హేర్ మేజర్ న్యూస్ ; ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండల్ ఖానాపూర్–బి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మహారెడ్డి భూపాల్ రెడ్డి మరియు మాజీ ఎమ్మెల్యే విజయ్ పాల్ రెడ్డి కి డప్పు సప్పుల్లతో ఊరేగింపుగా గ్రామంలోకి ఘన స్వాగతం పలికిన మహిళలు గ్రామ ప్రజలు అనంతరం గ్రామస్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేసిఆర్ ప్రభుత్వంలో 60 ఎండ్లలో జరగని అభివృద్ధి ఈ 7 ఏళ్లలో చేసుకున్నాం మరింత అభివృద్ధి మునుముందు చేసుకుందాం అంటే కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ నర్సింహా రెడ్డి మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుర్గా రెడ్డి గ్రామ సర్పంచ్ లక్ష్మి దేవయ్య గ్రామ పార్టీ అధ్యక్షులు సాయిలు గ్రామ వార్డు సభ్యులు కుమ్మరి రాములు గ్రామ పార్టీ నాయకులు జనార్ధన్ రెడ్డి నాయికోటి వెంకటి చాకలి సంగయ్య నాయికోటి వినోద కుమ్మరి పెంటయ్య చాకలి విఠల్ గోపాల్ గౌడ్ విజయ లక్ష్మి బాభ్యా నాయక్ తదితరులు మండల నాయకులు గ్రామస్థులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# గజ్వేల్‌లో ఈటెల రాజేందర్ గెలవడం ఖాయం

## – గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్



గజ్వేల్, మేజర్ న్యూస్; గజ్వేల్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలవడం ఖాయమన్నారు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్. శనివారం గజ్వేల్ భాజపా అభ్యర్థి ఈటెల రాజేందర్ కి మద్దతుగా మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని క్యాసారంలో ఇంటింటి ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఈటెల రాజేందర్ ని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఊరు మొత్తం భారీ ర్యాలీతో ప్రతి గడపకి వెళ్లి ప్రచారం నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం గజ్వేల్ పట్టణంలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున బిజెపి కార్యకర్తలు మహిళలు భూత్ కమిటీ అధ్యక్షులు అందరూ పాల్గొన్నారన్నారు. ప్రచార కార్యక్రమంలో బీజేపీ నేతలు సుభాష్ చంద్రబోస్, కిరణ్, నాగు ముదిరాజు, అరవింద్, అనూప్, తదితరులు పాల్గొన్నారు.

# రాయికోడ్ మండలంలో ఎన్నికల ప్రచారం ధూంధాం నిర్వహించిన ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని పాంపాడ్,అల్లాపూర్ , రాయికోడ్, పింప్పడ్ పల్లి ,మమ్మధాపూర్ ,దర్మపూర్ ,ఇసుఫ్ పూర్, సంగాపూర్, సింగీతం గ్రామాలలో శనివారం నాడు ఎన్నికల ప్రచారం ధూంధాం నిర్వహించిన అందోల్ నియోజవర్గం అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ గ్రామాలలో అడుగడుగునా ప్రజలు నీరాజనం పలికారు డప్పులతో మంగళ హరతులతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా క్రిస్టియన్ సోదరులతో కలిసి చేర్చిలో మరియు దేవస్థానాల్లో ప్రత్యేక ప్రార్థనలు, పూజలు చేసారు. రాయికోడ్ మండల కేంద్రంలో నాయకులతో,కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్డు షో నిర్వహించి ప్రజలకు మేనిఫెస్టో ను వివరించిన చంటి క్రాంతి కిరణ్ టీ



దుకాణంలో టీ కాసారు. లాండ్రి షాపులో బట్టలను ఇ చేసే అవతారమెత్తి పానీపూరి షాపులో అందరితో పాటు పానీపూరి తిన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను,మేనిఫెస్టో ను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకే ఓటువేయాలన్నారు. నవంబర్ 30 న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారుగుర్తుకే ఓటువేసి తనను భారీ మెజారిటీ తో గెలిపించాలని ప్రజలను కోరారు ఈయొక్క కార్యక్రమంలో జడ్పిటిసి ,మల్లికార్జున పటిల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, బస్వరాజు పటేల్, ప్రధాన కార్యదర్శి శంకర్,మాజీ డి సి ఎం ఎస్ సి చైర్మన్ సిద్ధన్న పటేల్, మార్కెట్ కమిటీ చైర్మన్ చేవెళ్ల విజయలక్ష్మి విట్టల్, జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు సంగమేశ్వర్ పటేల్,వరం ఉపాధ్యక్షుడు తుకారాం, టిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నజీం పటేల్, మరియు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయండి

## బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు పైలెట్ అజ్మీరా బాబీ నాయక్



నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు పైలట్ అజ్మీరా బాబీ నాయక్ దేశ ప్రధాని నరేంద్ర మోడీ మెదక్ జిల్లాకు తొలిసారిగా వస్తున్న సందర్భంగా తూప్రాన్ సమీపంలో బ్రాహ్మణపల్లి వద్ద భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారు ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు పైలట్ అజ్మీర బాబీ నాయక్ అన్నారు శనివారం నర్సాపూర్ లోని బిజెపి పార్టీ కార్యాలయంలో స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గంలో బిజెపి బిజెపి పార్టీకి మంచి స్పందన లభిస్తుందని అన్నారు ముఖ్యంగా గిరిజన తండాల్లో బిజెపి పట్ల ఆదరణ ఉందని నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం కొనసాగిస్తున్నారు ఈ మేరకు గిరిజన తండాల్లో మండల పరిధిలోని గ్రామాల్లో ప్రజలు బిజెపి వైపు మొగ్గుచూపుతున్నారు ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంటులో జై సేవాలాల్ అని సంబోధించడం పట్ల గిరిజనులు హర్షం వ్యక్తం చేశారు పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే బిజెపిని గెలిపించాలని అన్నారు నర్సాపూర్ నియోజకవర్గానికి బిజెపి అభ్యర్థి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు గోడ రాజేందర్ సంఘసాని సురేష్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ రాములు నాయక్ శంకర్ నాయక్

# గూడెం మహిపాల్ రెడ్డి భారీ విజయం లక్ష్యంగా ఇంటింటి ప్రచారం

## జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్, రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల పరిధిలోని కొడకంచి, మాదారం ,నల్తూర్ గ్రామాలలో ప్రచార రథసారథులు జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్, (రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు రాజేష్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున గులాబీ సైన్యంతో ఇంటికి ప్రచారం చేస్తూ అభివృద్ధి ఎజెండాగా సంక్షేమ పథకాలే ఆదర్శంగా ప్రతి ఇంటింటికి తెలుపుతున్న రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, ప్రజలంతా గూడెం మహిపాల్ రెడ్డికి బ్రహ్మరథం పడుతున్నారని వివిధ గ్రామాల ప్రజలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిన్నారం గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ,మండల నాయకులు శ్రీధర్ గౌడ్, నాయకులు బండి శ్రీకాంత్ వివిధ గ్రామాల కమిటీ సభ్యులు పాల్గొని ప్రచారాన్ని ముమ్మరంగా చేపట్టడం జరిగింది.



# దుబ్బాకలో బిఆర్ఎస్ పార్టీ ఘనవిజయం ఖాయం

**-ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం**

**- రాష్ట్ర యువజన నాయకులు హనుమండ్ల రాజిరెడ్డి**



రాయపోల్, మేజర్ న్యూస్:సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలే బీఆర్ఎస్ అభ్యర్థ కొత్త ప్రభాకర్ రెడ్డిని గెలిపిస్థాయిని బీఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి అన్నారు. శనివారం రాయపోల్ మండలంలోని కొత్తపల్లి రాయపోల్ గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త ప్రభాకర్ రెడ్డి గెలుపుతోనే దుబ్బాక అభివృద్ధి సాధ్యమవతుందని,బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి పథకాలను సమవుజ్జిగా ప్రవేశ పెడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తుందన్నారు. మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక నియోజకవర్గ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. గత మూడు సంవత్సరాలలో నియోజకవర్గ అభివృద్ధి వెనక్కి వెళ్లిందని, బిజెపి పార్టీకి ఓటు వేస్తే గెలిచిన ఎమ్మెల్యే రఘునందన్ రావు మాటలు తప్ప చేతలు లేవన్నారు. రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీని, మూడోసారి ముఖ్యమంత్రి అయ్యేది కూడా కేసీఆర్ అన్నారు. కావున దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడవాలంటే కారు గుర్తుకు ఓటు వేసి కొత్త ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు సత్యం,గ్రామ అధ్యక్షులు బాల నర్సయ్య, నాయకులు మంతూరు యాదగిరి,మధు, రాజా నర్స్, రమేశ్, మల్లేశ్, కల్లూరి రాజు, శ్రీనివాస్, స్వామి,నర్సింలు,ఎల్లం,కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కే మా మద్దతు: వీరశైవ సమాజం



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి సేవకుడు చింత ప్రభాకర్ కి మా మద్దతుతని జిల్లా వీరశైవ లింగాయత్ మాజీ అధ్యక్షులు ఏ సిద్దేశ్వర్, జిల్లా గౌరవ అధ్యక్షులు శివచంద్ర పాటిల్ అన్నారు. వీరశైవ లింగాయత్ సమాజం తరఫున శనివారం విలేకరుల సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. వీరశైవ లింగాయత్ అభివృద్ధి కోసం చింత ప్రభాకర్ పట్టణంలోని బసవ సేవా సదన్ ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం కృషి 50 లక్షలు నిధులు ఇవ్వడం జరిగిందని ఎడ్ల బజార్ బసవేశ్వర కళ్యాణ మండపానికి 40 లక్షల రూపాలు రావడానికి కృషి చేసిన చింత ప్రభాకర్ కే మా ఓటు అని తీర్మానం చేశామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు రాష్ట్ర వీర సేవా సమాజం భవనం కోసం కోక పేటలో కోట్ల విలువ విలువచేసే ఎకరం స్థలం ఇవ్వడం జరిగిందని జిల్లా సమాజ భవనం కోసం కంది మండలంలో సుమారు ఐదు కోట్ల విలువ స్థలాన్ని కేటాయించడం జరిగిందని, అదేవిధంగా కేసీఆర్ బసవ జయంతిని అధికారికంగా నిర్వహించడం హర్షినియమన్నారు. నియోజకవర్గంలోని వీరశైవులందరూ చింత ప్రభాకర్ గెలుపు కోసం కృషి చేయాలని సమాజం తరఫున పిలుపునిచ్చారు. సమావేశంలో సమాజం జిల్లా కోశాధికారి చంద్ర కాంత్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇప్పపల్లి నర్సింలు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆత్మకూరునాగేష్ జిల్లా నాయకులు మల్లికార్జున్ గందిగేరాజు శాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.